మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 11 ఆగస్టు 2024 పేజీలు 8

## రాజగారి బంగ్లాను
# కాపాడుకుంటాం..

- రాజ భవనంలోకి నీరు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాకే తలమాణికంగా ఉండే రాజప్రసాదం (రాజా గారి బంగ్లా) పాలిటెక్నిక్ కళాశాలలో ముందస్తు ఆలోచన, అవగాహన లేకుండా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు నేడు రాజప్రసాదానికే ఇబ్బందిగా మారాయని, వాటి నిర్మాణంతో వర్షపు నీరు పూర్తిగా రాజమహల్ లోకి చేరి రాజమహల్‌కి ముప్పు వాటిల్లేల ఉందని, గొప్ప చరిత్ర కలిగిన రాజప్రసాదాన్ని ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాపాడుకుంటామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి రాజభవనాన్ని సందర్శించి పరిశీలించారు. రాజ భవనంలోకి నీరు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే నీటిపారుదల శాఖ డ్యామ్ సేఫ్టీ అధికారి వనపర్తి వాస్తవ్యుడైన శ్రీనివాస్ రెడ్డి సహకారం తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ పాలకుల లాగా ఇష్టానుసారంగా పనులు చేయకూడదని, హిస్టారికల్ ప్లేస్ లైన ఇలాంటి వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలోనే రాజ ప్రసాదానికి పూర్వపు కళ వచ్చేలా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. పట్టణ వాసులు, జిల్లా వాస్తవ్యులు, మేధావులువిజ్ఞులు, పెద్దలు సైతం హిస్టారికల్ ప్లేస్‌లను కాపాడుకునేందుకు తమ వంతుగా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజలకు మరిన్ని పథకాలను చేరువ చేస్తాం
- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి పేద ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు లు 53 సుమారు 23 లక్షలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుమిత్ర, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపిటిసిలు విజయలక్ష్మి, ఉమాదేవి, శివారెడ్డి, మాజీ , సర్పంచులు నరేందర్ గౌడ్, బాలగౌడ్, మండల పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి కడుకుంట్ల శ్రీధర్ రెడ్డిమాజీ సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి గుగ్గిల ప్రకాష్ బొపెల్లి నిరంజన్ యువజన పార్టీ టౌను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మే రే శ్రీనివాసులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ మల్లేష్ గౌడు రాజు కార్యకర్తలుప్రజలు పాల్గొన్నారు.



## హై కోర్ట్ ఆదేశాల మేరకు..
# కదిలిన యంత్రాంగం

- శ్రీ నారదగడ్డ మఠం ఆస్తుల నిర్వహణపై ప్రజల అభిప్రాయ సేకరణ
- భక్తుల అభిప్రాయాలను సేకరించిన రాయచూరు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా అధికారులు
- ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామిని పిఠాధిపతిగా ఉండాలని కోరిన భక్తులు

**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలంలోని నెట్టెంపాడు గ్రామ సమీపంలో కృష్ణానది మధ్యలో ఉన్న శ్రీ నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి దేవస్థానానికి పూర్వకాలం నుంచి ఆస్తుల వివాదం నెలకొంది. గత 18 సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రం సిర్పూర్ తాలూకా కొటేకల్ మఠం దేవస్థానానికి సంబంధించిన శివకుమార్ అనే స్వామి నారదగడ్డ చెన్న బసవేశ్వర మఠం దేవస్థానానికి నేనే పీఠాధిపతినని ఆ దేవస్థానకు సంబంధించిన ఆస్తులన్నీ కూడా, నాకే చెందుతాయని హైకోర్టులో రిట్ పిటిషన్ నెం. 202656/2014 కేసుకు సంబంధించి కలబురిగి హైకోర్టులో పిటిషన్ వేశారు. అట్టి కేసుకు సంబంధించి హైకోర్టు రాయచూర్ జిల్లా కలెక్టర్ మరియు తహసిల్దార్‌కు ఆదేశాలు జారీ చేయగా ఈరోజు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కలెక్టర్ నితీష్, అడిషనల్ కలెక్టర్ మహబూబ్ బీ తహసీల్దార్ సురేష్ వర్మ మరియు సంబంధిత అధికారులు సూక్షేత్ర శ్రీ నారదగడ్డ చెన్నబసవేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకొని ఆస్తుల నిర్వహణపై విచారణ చేపట్టి భక్తుల అభిప్రాయాలను సేకరించారు. ఇందుకు సంబంధించి భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ కర్ణాటక రాష్ట్రం సిర్పూర్ తాలూకా కొట్టేకల్ శివకుమార్ స్వామి వేసిన పిటీషన్ మేము వ్యతిరేకిస్తున్నామని రాయచూరు జిల్లా కలెక్టర్ మరియు సంబందిత అధికారులకు భక్తులు తమ అభిప్రాయాలను తెలిపారు. దీనికి సంబంధించి అనంతపురం జిల్లా ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామినె నారదగడ్డ చెన్న బసవేశ్వర దేవస్థానానికి పీఠాధిపతిగా ఉండాలని వారిని భక్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాయచూర్ జిల్లా కలెక్టర్ నితీష్ మాట్లాడుతూ భక్తుల అభిప్రాయాలను విన్న తర్వాత ఈనెల 8వ తేదీన హైకోర్టులో జరిగే వాదోపవాదనలు సూక్షేత్ర నారదగడ్డ చెన్న బసవేశ్వర స్వామి మఠం పిటిషన్ కు సంబంధించి ఆస్తుల నిర్వహణపై భక్తుల అభిప్రాయాలను తప్పకుండా హైకోర్టుకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి అయా గ్రామాల, బూడిదపాడు, నెట్టెంపాడు, నాగర్‌దొడ్డీ, ధ్యాగదొడ్డీ, ఉప్పేరు, గార్లపాడు, చింతరేవుల, పెద్దకురం, అనుగొండ, ముస్లాయిపల్లి, సర్జాపురం, యాపలదిన్నె, గాజు లపాడు తదితర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హర్ ఘర్ తిరంగ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో, బిజెపి రాష్ట్ర పిలుపు మేరకు ఆగస్టు 15న హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాని నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని హిందూపూర్ చౌరస్తాలో ఉన్న మహత్మ గాంధీ విగ్రహానికి వారు జాలలతో శుభ్రపరిచి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు స్వాతంత్ర దినోత్సవం రోజు ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాని ఎగురవేసి దేశభక్తి భావాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, కార్యదర్శి నాగప్ప బీజేవైఎం జిల్లా నాయకులు రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర ,సీనియర్ నాయకులు పిట్టల చంద్రశేఖర్, మల్లారెడ్డి ,సిద్ధప్పల గౌరీ శంకర్, హనుమేష్ ,మల్లేష్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా జూపల్లి జన్మదిన వేడుకలు



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:**అబ్కారి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నాయకులు. కార్యకర్తలు జరుపుకున్నారు. వీపనగండ్ల. సంగినేనిపల్లి. తుంకుంట తదితర గ్రామాలలో కేక్ కట్ చేసి నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకొన్నారు. కూడళ్ళలో ప్రజలకు స్వీట్లను పంచి పెట్టారు. కార్యక్రమంలో మండల. గ్రామస్తాయి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన సేవా సంఘం సీనియర్ సలహాదారులుగా గోవర్ధన్ నాయక్



**పాలమూరు మేజర్‌న్యూస్:** గిరిజన సేవా సంఘం ఉమ్మడి జిల్లా సీనియర్ సలహాదారులుగా జిల్లా కేంద్రానికి చెందిన విస్లావత్ గోవర్ధన్ నాయక్‌ను నియమిస్తూ అసంఘం జిల్లా అధ్యక్షులు డీ లక్ష్మణ్ నాయక్, శనివారం ఇతర నాయకులతో కలసి నియామాక పత్రాన్ని అందజేశారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కీర్తి"శేషులు" రామవత్ పంతు నాయక్ గిరిజన భవన్ లో జరిగిన కార్యక్రమంలో దేవుజా నాయక్ పాల్గొన్నారు.పదవి ఇవ్వడం పట్ల గిరిజన సేవా సంఘం కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సింగిల్ విండో ఛైర్మన్ హన్మంత్ రెడ్డి

**లింగాల,మేజర్ న్యూస్:** అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి పరామర్శించి సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేసి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని అంబటి పల్లి గ్రామంలో శనివారం అనారోగ్యం వల్ల మృతి చెందిన చాకలి చంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతురాలి తల్లి అయినా చాకలి భారెమ్మకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని అంబటిపల్లి సింగల్ విండో ఛైర్మన్ శ్రీ జంబుల హన్మంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రాజు, పరమేష్ రెడ్డి, నాగిరెడ్డి,ఆర్ఎంపి హనుమంత్ రెడ్డి, ఆర్మీ రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**పాలమూరు మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 ఏళ పూర్తయిన సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ కార్యాలయం దగ్గర యుటిఎఫ్ పతాకాన్ని వ్యవస్థాపక నాయకులు ఆర్ రామ్ రెడ్డి ఎగరవేశారు. నిర్వహించిన సదస్సులో "50 వసంతాల యుటిఎఫ్ చరిత్ర– ఉపాధ్యాయుల పాత్ర" అనే అంశంపై యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, కే రామదాసు మాట్లాడారు.అధ్యయనం, అధ్యాపనం,సామాజిక స్పృహ లక్ష్యాలతో 1974 ఆగస్టు 10వ తేదీన యుటిఎఫ్ ఆవిర్భవించిందన్నారు. విద్యార్థులకు శాస్త్రీయమైన విద్యను అందించెందుకు యుటిఎఫ్ కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత్వ బడులను రక్షించడం తమ బాధ్యతగా పనిచేస్తూ కరువు కాటకాలు సంభవించినప్పుడు అంబలి కేంద్రాలు పెట్టి సామాన్య ప్రజానీకాన్ని ఆదుకున్న చరిత్ర యుటిఎఫ్ కు ఉందన్నారు. కరోనా కాలం లో సైతం వలస కూలీలకు సరుకుల పంపిణీ, రోగగ్రస్తులకు ఆహార పంపిణీ చేసి సామాజిక బాధ్యతను చాటుకుందన్నారు. సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి అక్షరాస్యత , సారా వ్యతిరేక ఉద్యమం నడిపిందన్నారు. విద్యార్థులను బడిలో చేర్చుటకు విద్య యాత్ర నిర్వహించి సామాజిక బాధ్యత గల కార్యక్రమాలను యుటిఎఫ్ చేపట్టిందని కొనియాడారు. కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్రపూర్వకోశాధికారి ఎన్ కిష్టయ్య, టీఎస్ యుటిఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, కోశాధికారి బి భాస్కర్,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు అజయ్, కిష్టు నాయక్, మన్యం, సుదర్శన్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎస్ఐ శేఖర్ రెడ్డి



**మదనాపురం, మేజర్‌న్యూస్:** రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనదారులు వాహనాలను నిలిపి సామాన్య ప్రజలను ట్రాఫిక్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## మద్యం మత్తులో కన్న తండ్రిని చంపిన కసాయి కొడుకు

### - కేసు నమోదు - ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మద్యం మత్తులో పడి జూలాయిగా తిరుగుతూ కన్న తండ్రిని అతి కిరాతకంగా హత్య చేసిన కసాయి కొడుకు సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గ్రామానికి చెందిన బింగి మల్లేష్(24) చెడు వ్యసనాలకు, మద్యానికి బానిస అయ్యి ఎటువంటి బాధ్యత లేకుండా పని చేయకుండా గ్రామంలో జులాయిగా తిరుగుతుండడంతో శుక్రవారం రాత్రి తండ్రి బింగి సుల్తాన్ కొడుకు మల్లేష్ ను మద్యం మానాలని బాధ్యతగా పనిచేసుకోవాలని మందలించగా మద్యం మత్తులో ఉన్న మల్లేష్ ఇంట్లో మంచంపై నిద్రిస్తున్న తండ్రి బింగి సుల్తాన్(52) పై అతి కిరాతకంగా గొడ్డలితో ఎదపైన గొంతుపైన నరికి చంపినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య బింగి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. ఈ హత్యతో గ్రామంలో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేశారు కన్న తండ్రిని హత్య చేసిన కసాయి కొడుకు బింగి మల్లేష్ ను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అధైర్యపడవద్దు, అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఆదిత్య రెడ్డి



**పెబ్బేర్ మేజర్‌న్యూస్:** పెబ్బేరు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గత ఐదు రోజుల క్రితం ఆపరేషన్ చేయించుకున్న సంగతి తెలుసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు వారి నివాసానికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా రాంపురం గ్రామానికి చెందిన బోయ రవి అనారోగ్య రీత్యా బాధపడుతున్న సంగతి తెలుసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వారి నివాసంకి వెళ్లి వారికి మనోధైర్యం కల్పించడం జరిగింది. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అధైర్య పడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,రాంపురం సహదేవుడు,జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి, తోమలపల్లి కృపాకర్ రెడ్డి,బున్యదిపురం నరేందర్, రాంపురం ఈశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దివాకర్ యాదవ్, సోషల్ మీడియా పాతపల్లి చంద్రశేఖర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పి.అనిల్, నరేష్, పురుషోత్తం, తాజా మాజీ సర్పంచ్ ఆశన్న,రంజిత్, సత్యనారాయణ రాజ్ నాయక్, కృష్ణయ్య,గట్టన్న, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల



**మదనాపురం, మేజర్ న్యూస్:** మదనాపురం మండలం దంతనూరు గ్రామంలోని ఏ1 ఫంక్షన్ హాల్ లో కొత్తకోట సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ శ్రీనివాసులు కూతురు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువు వరులను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, మసన్న, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలకు, విద్యావంతులకు, యువతకు, అన్ని పార్టీల నాయకులకు గత కొంత కాలంగా మేము వివిధ రూపాలలో చెప్పినా కూడా ఎవ్వరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదని, వారి ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని, మైనర్ బాలలకు వాహనాలను ఇస్తున్నారని, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం, రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలను ట్రాఫిక్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని , చట్టాలను గౌరవించి అందరూ చట్టం పరిధిలో గౌరవంగా జీవించాలని ఆయన కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మొల్కల బంగారయ్య

**లింగాల మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకుంటూ శనివారం ఆర్థిక సహాయం అందజేసి ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య చంద్రకళ దంపతులు అందజేసి తమ ఉదారత చాటుకున్నారు. మండల పరిధిలోని అంబటి పల్లి గ్రామంలో శనివారం అనారోగ్యం వల్ల మృతి చెందిన చాకలి చంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతురాలి తల్లి అయినా చాకలి భారెమ్మకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మొల్కల బంగారయ్య చంద్రకళ దంపతులు తెలియజేశారు. వారి వెంట అచ్చంపేట వెంకటయ్య, శాలి బాబా, జనంపల్లి మోహన్, దాసరి శంకర్ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన రాయల్ మదర్ థెరిస్సా సొసైటీ



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని 23వ వార్డులో పి. హెచ్. ఎస్ ఉన్నత పాఠశాల దగ్గర శనివారం రాయల్ మదర్ థెరిస్సా సొసైటీ ఆధ్వర్యంలో మహమ్మద్ యూసుఫ్ తాజ్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పి. ఎస్ సునంద మల్టీస్పెషాలిటీ డైరెక్టర్ డా. ప్రసాద్ శెట్టి పాల్గొని దాదాపుగా 200 మంది రోగులకు ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా. ప్రసాద్ శెట్టి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు మాలాంటి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సాటి మనిషికి సహాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక పెద్దలు మహమ్మద్ నవాజ్ మూస, మహిమ్మూద్ ఖురేషి , కాలనీ యువకులు పిఎస్ సునంద మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ దేవత పోచమ్మ బోనాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందించిన ఆలయ కమిటీ సభ్యులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీ శ్రీ భ్రమరాంబ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవ ఆహ్వాన పత్రికను దేవస్థానం కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోకల శ్రీధర్, సతీష్, వెంకటేష్, కౌన్సిలర్ సునీత శ్రీనివాసరెడ్డి, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## గిరిజనుల పట్ల వివక్ష చూపుతున్న కాంగ్రెస్ పార్టీ

### - గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ గిరిజనుల పట్ల వివక్ష చూపుతుందని గిరిజన సేవా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డీ. లక్ష్మణ్ నాయక్ అన్నారు. నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవుల్లో గిరిజనులకు పదవి ఇవ్వక పోవడం అందుకు నిదర్శనం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో డీ. లక్ష్మణ్ నాయక్ మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ కార్పొరేషన్ ఎందుకు ఏర్పాటు చెయలేదని ప్రశ్నించారు. మైదాన ప్రాంతాల్లో గిరిజనులకు ఐటిడిఎ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని, గిరిజన భందు 12 లక్షలు ఇస్తామన్న హామీ అమలు చేయాలని,బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గిరిజన సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ నాయక్, నాయకులు కిషన్ నాయక్ పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి







**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పట్టణంలో లబ్ధిదారుల ఇంటి వద్దకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గతంలో అధికారుల కార్యాలయాల చుట్టూ, ప్రజా ప్రతినిధుల ఇళ్ల చుట్టూ కాళు అరిగేలా తిరిగిన కనుకరించకపోగా నిర్లక్ష్యంగా మాట్లాడే వ్యవస్థ నుంచి నేడు పేదల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలను అందజేస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పథకాలను అందుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందేనని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు ఒక్కరు కూడా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని ఈ క్రమంలోనే మీకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు గాని, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు గాని, దళారులను నమ్మి మోసపోకూడదని వీటి మంజూరి కోసం ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఎంతో మందిని ఎమ్మెల్యేలుగా చూసామని, నేడు మాకు ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను తీసుకువచ్చి అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని మీలాంటి ఎమ్మెల్యేను ఎప్పటికీ కూడా మర్చిపోమని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ , మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కౌన్సిలర్లు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ జెండాల వితరణ కార్యక్రమం



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లోని పలు వ్యవసాయ పొలాలలో కిసాన్ మోర్చ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ బీమ్. సేన్. రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాల వితరణ కార్యక్రమం జరిగింది పై కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులరామచంద్రారెడ్డి జాతీయ జెండాల వితరణ అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం విచ్చేసి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా హర్గర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగింది పిలుపులో భాగంగా అయిజ మండలంలోని వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి వ్యవసాయ కూలీలకు రైతులకు జాతీయ జెండాలు ఇచ్చి మీ ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని శనివారం నుంచి ఆగస్టు 15 వరకు జాతీయ జెండా ఎగరవేసే కార్యక్రమం ఉందని వారందరికీ వితరణ చేసి మీ ఇండ్లపై జాతీయ జెండాలు ఎగురవేసుకోవాలని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలనలో భారతదేశం శరవేగంగా ముందుకెళ్తుంది అని అన్నారు 2047 వరకు మనకు స్వాతంత్రం విచ్చేసి 100 సంవత్సరాలు పూర్తయితుందని అప్పటికల్లా దేశం విశ్వగురు స్థానానికి చేయడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ పనిచేస్తున్నారు అని అన్నారు..ఈ కార్యక్రమం లో మండలఅధ్యక్షుడు గోపాల కృష్ణ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ స్వామి కంపాటి భగత్ రెడ్డి పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కేంద్రమంత్రి పులిజాల శివశంకర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## - మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దుంకుడు శ్రీనివాస్



**పాలమూరు మేజర్‌న్యూస్:** మాజీ కేంద్రమంత్రి పులిజాల శివశంకర్ జయంతిని ప్రభుత్వం అధికారికం గా నిర్వహించాలని మున్నూరు కాపు ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దుంకుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మున్నూరు కాపు ముద్దుబిడ్డ మాజీ కేంద్ర మంత్రి శివశంకర్ జయంతిని ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముందుగా శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివశంకర్ బీసీ సమాజానికి రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని, కేంద్ర మంత్రిగా బీసీల హక్కులకై ఎనలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. శివ శంకర్ అందించిన సేవలకు గుర్తుగా మహబూబ్నగర్లోని పద్మావతి కాలనీలో శివశంకర్ శిలా విగ్రహం ప్రతిష్టాపించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మున్నూరు కాపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సెప్టెంబర్ 30 వరకు పూర్తి చేయాలని, ఇటీవల రిటైర్ అయిన ఉద్యోగులు నూతనంగా నియామకమైన ఉద్యోగులకు త్వరలోనే సన్మాన కార్యక్రమం చేపట్టాలని తీర్మానించుకున్నారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బుక్క స్వామి, ప్రధాన కార్యదర్శి కోరమును శ్రీనివాసులు, ట్రెజరర్ సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండా పురుషోత్తం, పాకాల వెంకటయ్య, నర్సి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోనెల కృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నియామకం

### - మక్తల్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులుగా మ్యాతారి గోపాల్



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పంతికి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, నియోజకవర్గాల వారీగా నూతన కార్యవర్గంను నియామించడం జరిగింతుంది, అందులో భాగంగానే మక్తల్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులుగా మ్యాతారి గోపాల్ని నియమించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఎడ్ల కురుమయ్య, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు మ్యతారి గోపాల్, కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప, అసెంబ్లీ నాయకులు గణేష్, మండల నాయకులు సందకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిగా ధ్వంసం అయిన మక్తల్,పేట రోడ్డు స్థానంలో నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మించాలి

### - సిపియం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** సిపియం పార్టీ మక్తల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పూర్తిగా పాడైన మక్తల్, నారాయణపేట రహదారి స్థానంలో నాలుగు లైన్ల రహదారిని నిర్మించాలని ప్లే కార్డు ప్రదర్శించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నారాయణపేట మక్తల్ రోడ్డు అడుగడుగునా గుంతలతో ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర అసౌకర్యంగా మారిందన్నారు. ఈ రోడ్డుపై రద్దీ పెరిగినందున, వెంటనే నాలుగు లైన్ల రోడ్డును నిర్మించి, జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఏరియా కమిటీ కార్యదర్శి పి.ఆంజనేయులు, సిపియం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ రాజ్, ఆంజనేయులు, లక్ష్మన్న, గజలప్ప, చంద్రాములు, సూర్య ప్రకాష్, యస్.అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత : రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధికార ప్రతినిధి లావణ్య



**చారకొండ, మేజర్ న్యూస్** చారకొండ మండల కేంద్రానికి చెందిన కుంభం రామస్వామి గౌడ్ ప్రమాదవశాత్తు కిందపడి తన కుడికాలు విరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి లావణ్య శనివారం రామస్వామిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శివకుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ, 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మొగిల్లా కన్న, బీజేవైఎం మండల కార్యదర్శి సురకారపు అనిల్ గౌడ్, బోయిన్పల్లి ఆంజనేయులు గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాడాపూర్ గ్రామంలో విష జ్వరాలు

### - ప్రతి ఇంటిలో వ్యాధిగ్రస్తులు - వివిధ ఆస్పత్రులకు తరలింపు - ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు







**లింగాల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సురాపూర్ గ్రామపంచాయతీ లోని మాడాపూర్ లో గ్రామంలో విష జ్వరాలతో ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. గ్రామంలో ఏ ఇంటిలో చూసిన వ్యాధి సోకినవారు కనిపిస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం జ్వరంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను 108 అంబులెన్స్లో లింగాల పిహెచ్సికి ఏటీఎం లక్ష్మణ్ పైలెట్ ఖాజా తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత మొహరం పండుగ నుంచి తాము రోగాలతో అల్లాడి పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా జ్వరము, కీళ్ల నొప్పులు శరీరం మొత్తం నొప్పులతో బాధపడుతున్నట్లుగా వ్యాధి సోకిన వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మొత్తం 120 ఇండ్లలో 600 మంది జనాభా ఉన్నారని తెలిపారు. గ్రామంలో దోమల బెడద ఎక్కువైందని దాంతో వ్యాధులు సూకడంపై ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా వ్యాధులను నయం చేయించుకోవడానికి మండల కేంద్రంలోని సిహెచ్ సి తోపాటు నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రి ,లింగాల తెలకపల్లి, అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రి లకు తరలి పోతున్నారు. విష జ్వరం బాధపడుతున్న చిన్న పిల్లలకు నీలోఫర్ తరలించిన సంఘటనలు ఉన్నాయన్నారు. రోజుల తరబడి వైద్య సేవలను పొందుతున్న వ్యాధులు నయం కావడం లేదని తాము ట్యాంకు ద్వారా సరఫరా అయ్యే నీటిని తాగుతున్నామని ప్రజలు వాపోయారు. గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వ్యాధులను అరికట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

***వ్యాధులతో ఇబ్బంది పడుతున్నాం .. శ్రీరాములు :*** గత కొన్ని రోజులుగా రోగాలతో ఇబ్బందులు పడుతున్నాం. ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేయించుకున్నప్పటికీ నయం కావడం లేదు. గ్రామంలో దోమల నివారణకు, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి.

***తమ ఇద్దరు పిల్లలతో పాటు అత్తమామలకు జ్వరాలు వస్తున్నాయి .. జహంగీర్, మాడాపూర్ గ్రామవాసి***

తన ఇద్దరు పిల్లలతో పాటు అత్త మామ జ్వరాలతో బాధపడుతున్నారని ప్రతిరోజు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నాము. అయినప్పటికీ నయం కావడం లేదు గ్రామంలో తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలి.

## కార్మిక హక్కులు కాలరాస్తే సహించం : సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న




**నర్వ మేజర్ న్యూస్:** దశాబ్దాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కనీస హక్కులు చట్టాలను పెట్టుబడిదారుల ప్రయోజనాల కొరకు కాలరాసే కుట్రలు చేస్తే దేశ కార్మిక వర్గం సహించబోదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న వెల్లడించారు. శనివారం నాడు నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ కాలం లో సైతం కార్మిక వర్గం కార్మిక హక్కులను కార్మికులు పోరాడి సాధించుకున్నారని స్వతంత్రానంతరం కూడా 60 రకాల కార్మిక చట్టాలను సాధించుకున్నారని, ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులను కార్మికులకు అమలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని దేనని ఆయన అన్నారు. కానీ దేశ కార్మిక వర్గానికి కాస్త ఊరటగా ఉన్న కనీస కార్మిక చట్టాలను కేంద్రంలోని ఎన్డిఏ బిజెపిల 3.0 నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోళ్లగా విభజించి అసంఘటిత, సంఘటితరంగ కార్మికులకు, వారి హక్కులకు తీవ్ర విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి 2014, 2019, 2024 ఎన్నికలలో కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ సిపిఐ నాయకులునాగరాజ్ నరసింహులు మన్యం బాబు, హనుమంతు, రాజమౌళి, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఖాజా ఖమర్ రహమాన్‌కు డాక్టరేట్ అవార్డు

### - సన్మానించిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు యం0ఏ ఖాదర్ పాషా, ఉద్యమకారులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాకు చెందిన ఖాజా ఖమర్ రెహమాన్ ఢిల్లీకి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి సోషల్ సర్వీస్ లో డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, కొత్తకోట మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్, తెలంగాణ ఉద్యమ నేత చాంద్ పాషాలు డాక్టరేట్ అవార్డు గ్రహీత ఖాజా ఖమర్ రహమాన్‌ను వారి నివాసంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ మహిళ అయినప్పటికీ ఒక వైపు ముస్లిం మహిళలను చైతన్యం చేసి , మరోవైపు కుల మతాలకతీతంగా మహిళా జాతిని చైతన్యం చేస్తూ జిల్లా కేంద్రంలో వనిత జ్యోతి మహిళా సంఘం ఏర్పాటు చేసి మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు ఇటీవల డాక్టరేట్ అవార్డు లభించిందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి అవార్డులు మరిన్ని సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండాలి : హాస్టల్ వార్డెన్ యాదయ్య



**ధన్వాడ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలపై ఆసక్తి ఉండాలని ధన్వాడ ఎస్సీ హాస్టల్ వార్డెన్ యాదయ్య తెలిపారు. 15 తేదీ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ , క్రికెట్, రన్నింగ్, చేసే , కరమ్స్ మొదలగు పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు స్వాతంత్ర దినోత్సవం నాడు అందిస్తామని తెలిపారు.

## ఘనంగా రంగారావు, హాజార్ జన్మదిన వేడుకలు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** శనివారం నవాబుపేట మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ రంగారావు పుట్టినరోజు మాజీ వార్డు నెంబర్ కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి సీనియర్ నాయకులు మహమ్మద్ అజార్ పుట్టినరోజు కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేపించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్త మాడెమోని గోపాల్ గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఫోటో స్టూడియోను ప్రారంభించిన ఆదిత్య రెడ్డి




**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో నాగరాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చందు నూతనంగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఫోటో స్టూడియో షాప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి రావడం జరిగింది. ఆయన చేతుల మీదుగా ఫోటో స్టూడియోని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ జెడ్పిటిసి సభ్యులు, శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. రాములు యాదవ్, కంబలాపూర్ ఎంపిటిసి ఎల్లస్వామి మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి,ఎస్సీ సెల్ శీను, నాగరాల శివనారాయణ వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దివాకర్, శ్రీరంగాపూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు గంగాధర్, చందు, బహుజన రమేష్, పిల్లికండ్ల కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సందర్శించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులు రాకుండా తగు సూచనలు ఇవ్వాలని డ్యూటీలో ఉన్న డాక్టర్ క్లవిన్ మార్క్ కు పలు సూచనలు చేశారు సాధారణ కాన్పులు అధికంగా చేసి సామాన్యులకు ఆర్థిక భారం తగ్గించాలని చెప్పారు బుధవారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ కు హెల్త్ సెంటర్లో జన్మించిన మగ బిడ్డను ఆశీర్వదించారు మాజీ మంత్రి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు మాజీ కోఆప్షన్ సభ్యుడు మతిన్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు టౌన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆరోగ్య సిబ్బంది కవిత స్వాతి తదితరులున్నారు

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి సమీపంలో బిజినపల్లి మండలం మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల మార్కండేయ (38) ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి బిజినపల్లి మండలం మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన గుజ్జాల మార్కండేయ వ్యవసాయం పని చేస్తూ ఉండేవాడని అయితే శనివారం ఉదయం తన మోటార్ సైకిల్ పై బుద్ధారం గ్రామానికి వచ్చి తిరిగి తన మోటార్ సైకిల్ పై సొంత గ్రామానికి వెళ్ళుచుండగా బిజినపల్లి వైపు నుంచి వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు ఆర్టీసీ డ్రైవర్ పై తల్లి గుజ్జాల మణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# పేటలో హల్చల్ చేస్తున్న దొంగతనాలు : పసిగట్టిన పోలీసులు














**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని పేట పోలీస్‌స్టేషన్లో శనివారం సాయంత్రం మూడు దొంగతనలకు సంబంధించి డిఎస్పి ఎన్ లింగయ్య పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు

***1) భారత్ గ్యాస్ ఏజెన్సీలో దొంగతనం:*** ఈ నెల 8వ తేదీన గురువారం రాత్రి సమయలో శాసనపల్లి రోడ్డులో సింగర్ బేస్‌కు చెందిన పాలది సతీష్ కుమార్ తన యొక్క భారత్ గ్యాస్ ఏజెన్సీ గోడంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలకొట్టి 25 గ్యాస్ సిలిండర్ లను దొంగాలించినారు అని తెలియజేయగా, ఇట్టి విషయం పై నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసినారు, ఇట్టి కేసు ను నారాయణపేట పట్టణ పోలీస్ వారు 24 గంటలలో చెందిచినారు. కేసు వివరలోకి వెళ్ళగా నారాయణ పేట గాంది నగర్ కుచెందిన నిందితుడు నగిరి ఆనంద్ కొంత కాలంగా ఆట్టి భారత్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ బాయ్‌గా పని చేసి ఇటీవల మానివేసినాడు . నిందితుడు త్రాగుడుకి బానిసై మరియు అప్పులు ఎక్కువై ఎలాగైనా డబ్బులు సంపాదించలనే ఉద్దేశ్యం తో అందుకు గాను గ్యాస్ సిలిండర్లను దొంగాలించాలనే ఉద్దేశ్యంతోఇంతకు ముందు తనకు పరిచయం వున్న, తన ఆటోలో నిటి సరపరా చేసే నర్సిములు అనే వ్యక్తి సహాయంతో ముందస్తు పథకం ప్రకారము రాత్రి సమయంలో నర్సిములుతో కలిసి శాసన పల్లి రోడ్ లో గల భారత్ గ్యాస్ గ్యాస్ గోదం వద్దకు వెళ్లి దాని లోపల తాళం పగలగొట్టి ఇద్దరు కలిసి నరసింహ ఆటోలో 25 సిలిండర్ లను తిసుకోచి ఇంట్లో దాచి పెట్టినారు. శుక్రవారం ఆట్టి గ్యాస్ సిలిండర్లను అమ్మడనికై వెల్తుంటే నారాయణపేట పట్టణ పోలీస్ వారు ఆట్టి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని ఆటోను మరియు దొంగలించిన 25 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు విట్టి మొత్తం విలువ అందాజ 87,500 రూపాయల వరకు ఉంటుందని అన్నారు

***2) కంచు విగ్రహంతో మోసం చేసిన నిందితుడు..*** అందాజ నెల రోజుల క్రితం పళ్ళ కు చెందిన అనిమొల్ల శివరాజ్ యొక్క తండ్రి కొంత కాలం క్రితం మరణించినాడు. అతని తల్లి యొక్క ఆరోగ్యం కూడా గత కొంత కాలంగా బాగోలేదు. దాంతో తెలిసిన్న వాళ్ళు ఇంట్లో బాగు చేయించుకోవాలి అని చెప్పగా, తెలిసిన్న వారి ద్వారాగా బారంకుంటకు చెందిన గజ్జేలి నరేష్ (రిశాంత్) ను సంప్రదిచంగా అతను మీ ఇంట్లో పూజలు చేస్తా మరియు మీ ఇంట్లో ఉన్న చెడును బయటకు తీస్తా అని చెపి వారి ఇంట్లో ఒక ములకు గుంత తవ్వించి అందులో పసుపు,కుంకుమ్మ, కోబరికాయ లు వేసి పూజలు చేస్తునట్లు నటించి, వారికి తెలియకుండా ఆ గుంత లో ఒక కంచు శివుని విగ్రహం పెట్టి, అది అప్పుడే అందులో త్రవ్వుతూ ఉంటె దొరికినట్లు నమ్మించి దాని ద్వారాగా ఇంట్లో ఉన్న అరిష్టం పోయి మీ బాధలు అని ఇప్పటినుంది తొలగిపోతాయి అని తెలిపినాడు మరియు అట్టి శివుని విగ్రహం తో పాటు మరొక వస్తువును తీసుకెళ్ళి సరఫ్ బజార్ లో తనతో పాటు తీసుకెళ్ళినా వేరే వస్తువును కరిగించి దాని ద్వారా వచ్చిన ఇత్తడి బిస్కేటు ను పిర్యాదు కు ఇచ్చి ఇంట్లో పెట్టుకోమని చెప్పి పిర్యాది వద్దనుండి బలవంతంగా నలబై వేల 40,000 రూపాయలు తీసుకొన్నాడు దాని తరవాత పిర్యాది ఇట్టి విషయములో మోసపోయనని గ్రహించి శుక్రవారం రోజు నారాయణపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఈ రోజు నిందితున్ని సత్యనారాయణ చౌరస్తా లో పట్టుకొని అతని వద్ద నుండి అతను మోసం చేయుటకు ఉపయోగించిన కంచు శివుని విగ్రహాన్ని స్వాదినం చేసుకోవడం జరిగింది.

***3) గోల్డ్ దొంగతనం..*** ఈ నెల 7వ తేదిన బుదవారం భైరంకొండ గ్రామం కు చాపాలి విజయలక్ష్మి ఇంట్లో గుర్తుతేలియని వ్యక్తులు దొంగతనం జరిగింది అని తెలియజేయగా, ఇట్టి విషయం పై నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసినారు, ఇట్టి కేసును నారాయణపేట పట్టణ వారు 48 గంటలలో చెందిచినారు. కేసు వివరలోకి వెళ్ళగా, నిందితుడు జాజాపూర్ గ్రామం కు చెందిన మన్నే వెంకటేష్ త్రాగుడుకి బానిసై ఎలాగైనా డబ్బులు సంపాదించలనే ఉద్దేశ్యంతో, అందుకు గాను దొంగతనం చెయ్యాలనే ఉదేశ్యంతో భైరంకొండ గ్రామ చివరిలో గల పిర్యాది తెరిచి ఉంచిన ఇంట్లో అలమారులో ఉన్న బంగారు చైన్ మరియు పుస్తెల తాడు ను దొంగలించి, చైన్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తికి అమ్మి, మిగతా దొంగలించిన పుస్తెల తాడును ఈ రోజు అమ్మడనికై నారాయణపేట కు రాగా పోలీస్ వారు నిందుతుని పట్టుకొని పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నారు విట్టి మొత్తం విలువ అందాజ 70,000 రూపాయాల ఉంటుందని తెలిపారు. పై మూడు కేసులలో నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి ఎన్ లింగయ్య తెలిపారు. అట్టి కేసులను చేదించిన పోలీసులను ఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్స్ రాము, ఆంజనేయులు, లింగమూర్తి, యాదయ్య, మల్లేష్, రాజులను డిఎస్పి అభినందించి రివార్డ్ ఇవ్వడం జరిగింది.

# సమాజానికి అంకితభావంతో సేవ చేద్దాం



### - అవయవ దానం చేద్దాం... మరణించిన జీవిద్దాం

### - తెలంగాణ రాష్ట్ర శరీర దాతల సంఘం జాయింట్ సెక్రెటరీ బొల్లి ఆదామ్ రాజ్

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** సమాజానికి అంకితభావంతో సేవ చేయాలని, మరణించినా జీవించేందుకు అవయవదానం చేయాలని తెలంగాణ రాష్ట్ర శరీర దాతల సంఘం జాయింట్ సెక్రెటరీ బొల్లి ఆదామ్ రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో అవయవ దాన పక్షోత్సవాలు ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని , జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ఈనెల 12న సోమవారం జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య వక్తలు అఖిలభారత శరీర అవయవదాతల సంఘం వ్యవస్థాపకురాలు,సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ , చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గూడూరు సీతామహాలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర శరీర అవయవదాతల సంఘం అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి, విజ్ఞాన దర్శిని ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ముఖ్య అతిథులుగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, గౌరవ అతిథులుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సునందిని, డిఎంహెచ్ఓ డాక్టర్ జయచంద్ర మోహన్ , గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వనపర్తి జిల్లా కోర్టు మోహన్ కుమార్ యాదవ్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవరైనా అవయవ దాతలు తమ శరీరాన్ని దానం చేయాలనుకున్న వారు మీ పేరు జీవన్ దాన్ ఆన్లైన్ అప్లికేషన్లో నింపబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, తెలంగాణ రాష్ట్ర శరీర అవయవదాతల సంఘం జాయింట్ సెక్రెటరీ బొల్లి ఆదామ్ రాజ్, సహాయకులుగా డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా సెక్రెటరీ మహేష్ లు ఉన్నారు.

## వికలాంగుల గ్రామ అధ్యక్షుడుగా కేంచే రంగయ్య





**ధన్వాడ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీలో గ్రామ అధ్యక్షుడిగా కెంచ రంగయ్య ఉపాధ్యక్షు లుగా కురుమన్న గౌరవ అధ్యక్షులుగా పెంటయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి కోతి చిన్నమ్మ ఉపాధ్యక్షులు అమ్మక కార్యదర్శి మంగళి లక్ష్మి సహయ కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ ,కోశాధికారి కెంచె శ్రీహరిగా ఎన్నుకోవడం జరిగింది. తనను ఎన్నుకోవడం వల్ల వికలాంగుల సంఘానికి తప్పకుండా న్యాయం చేస్తానని కేన్చే రంగయ్య తెలిపారు.

# ఐ.టి.ఐ.లో చేరే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

**● మేడ్చల్ జిల్లాలో మూడు ఐ.టి.ఐ లలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సులు ● మేడ్చల్, శామీర్ పేట, అల్వాల్ ఐ.టి.ఐ లలో ఏర్పాటు ● టాటా కంపెనీ సహకారం ● ఒక్కో సెంటర్ ను రూ. 4.47 కోట్ల కేటాయింపు ● ఫాకల్టీ, టూల్స్, మెషినరీ నీ సమకూర్చుతున్న టాటా కంపెనీ ● ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ● బేసిక్ కోర్సులు కూడా కొనసాగుతాయి ● ఐ.టి.ఐ ల జిల్లా కన్వీనర్ పి.శంకరయ్య**



పి.శంకరయ్య...మేడ్చల్ జిల్లా ఐ.టి. ఐ. ల కన్వీనర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 10)ః ఐ.టి.ఐ కోర్సులు చేయాలనుకున్న ఉన్న విద్యార్థులకు శుభ వార్త. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని మూడు ఐ.టి.ఐ లో, ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏ.టి.సీ ) ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖ పారిశ్రామిక సంస్థ టాటా కంపెనీ ఈ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. ఇందుకు సంభందించి రాష్ట్ర ప్రభుత్వం టాటా కంపెనీతో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏ.టి.సీ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. అందులో భాగంగా, మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్, శామీర్ పేట, అల్వాల్ ఐ.టి.ఐ లలో ఇవి ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంభందించి ఇప్పటికే ఈ మూడు ఐటిఐ ప్రాంగణాల్లో కొత్త అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు స్థల కేటాయింపును కూడా జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. దీనితో, టాటా కంపెనీ పై మూడు కేంద్రాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు పనులు మొదలు పెట్టింది. త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేసి, తరగతులు కూడా ప్రారంభించనుంది.

6 కొత్త కోర్సులు:

ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు తో విద్యార్థులకు కొత్తగా 6 అడ్వాన్స్డ్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో, 1.ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, 2. అర్టీసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, 3.బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫయర్ (మెకానికల్ ), 4. అడ్వాన్స్డ్ సి.ఎన్.సి, మ్యాచింగ్ టెక్నీషియన్, 5.మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ , 6. మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్స్ కంట్రోల్ ఆటోమేషన్ లు న్నాయి.

ఫాకల్టీ, టూల్స్, మెషినరీ ని టాటా కంపెనీ నే సమకూర్చుతుంది

కొత్తగా ఏర్పాటు చేయనున్న ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల లో ఏర్పాటు చేయనున్న కొత్త కోర్సులకు అవసరమైన ఫాకల్టీ, టూల్స్, మెషీనరిని టాటా కంపెనీనే సమకూర్చనుంది. ట్రేడ్ కు ఒక మాస్టర్ చొప్పున ఆరు ట్రేడ్స్ కు ఆరుగురు మాస్టర్స్ ను రిక్రూట్ చేయనుంది. అలాగే, అడ్వాన్స్డ్ టూల్స్ ను, మెషినరీని సప్లయ్ చేయనుంది.

ఒక్కో ఏ.టి.సీ. కి రూ. 4.77 కోట్లు కేటాయింపు

ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటులో భాగంగా టాటా కంపెనీ ఒక్కో సెంటర్ కు రూ.4.77 కోట్లు కేటాయించనున్నట్టు తెలిసింది. దీనితో,



మూడు సెంటర్లకు కలిపి రూ.14.31 కోట్లు వ్యయం చేయనుంది.

ఏ.టి.ఎల్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశం

శాస్త్ర సాంకేతిక రంగం లో ఎన్నో ఆధునిక మార్పులు చోటు చేసుకున్న విషయం తేనియనిది కాదు. ఆధునిక పరిజ్ఞానంలో నైపుణ్యం ఉన్న అభ్యర్థులను మాత్రమే పారిశ్రామిక సంస్థలు కోరుతున్నవి. అందులో భాగంగానే స్కిల్డ్ అభ్యర్థులను తయారు చేసే క్రమంలో టాటా కంపెనీ సహకారంతో ఈ అడ్వాన్స్డ్ కోర్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఐటీఐ లలో బేసిక్ శిక్షణ మాత్రమే అందిస్తున్నారు. కాగా, ఐ.టి.ఐ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు కంపెనీల్లో మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అభ్యర్థులకు తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వం ఉద్దేశం. అభ్యర్థులకు కేవలం బేసిక్ శిక్షణ మాత్రమే సరిపోదు. ఆధునిక పరిజ్ఞానం కూడా అవసరం. రోబోటిక్స్, డిజిటల్ , ఎలక్ట్రిక్ , ఆటోమేషన్ రంగంలో అడ్వాన్స్డ్ శిక్షణ ఇప్పించి, తమ సంస్థలో ఉపాధి అవకాశాలు కల్పిం చాలన్న ఉద్దేశంతో టాటా కంపెనీ, రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఈ కొత్త ఏ.టి.సీ లను ఏర్పాటు చేస్తున్నవి. వీటి ద్వారా ప్రతి ఏటా మేడ్చల్ జిల్లాలో 488 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు.

బేసిక్ కోర్సులు కూడా నడుస్తాయిః శంకరయ్య మేడ్చల్ జిల్లా ఐటిఐ ల కన్వీనర్

ఈ విద్యా సంవత్సరం నుంచి ఐటిఐ లలో ఏ.టి.సీ లు ఏర్పాటు కానున్నాయి. ఇందుకు టాటా సంస్థ సహకారం అందిస్తోంది. టాటా కంపెనీతో ప్రభుత్వం ఎం.ఓ.యు కూడా కుదుర్చుకుంది. రెండేళ్ల పాటు టాటా కంపెనీ ఏ.టీ.సీ భవనాలు , టూల్స్, మెషినరీ, ఫాకల్టీ నీ సామకూర్చనుంది. రెండేళ్ల తర్వాత వీటిని ప్రభుత్వమే నిర్వహించనుంది. అడ్వాన్స్డ్ కోర్సులలో పాటు ఐటిఐ లలో బేసిక్ కోర్సులు కూడా కొనసాగుతాయని మేడ్చల్ జిల్లా ఐటిఐ ల కన్వీనర్, అల్వాల్ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ పి. శంకరయ్య తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



## గాయత్రి నర్సింగ్‌హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 10): కొడంగల్ పట్టణంలోని గాయత్రి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం చంద్రకల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైద్యులు కే.వెంకటేశ్వర్లు, గోవర్ధనచారి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణ చికిత్సలతో పాటు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



కే.వెంకటేశ్వర్లు, గాయత్రి నర్సింగ్ హోమ్ వైద్యులు

## ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా కౌన్సిల్ కృషి

**● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



సీసీ రోడ్డుకు కొబ్బరి కాయ కొడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 10) : ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి శివాజీ నగర్ కాలనీలో మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ రవీందర్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్రమ్ అలీ, ఏఈ మహిపాల్, కాలనీ వాసులు ఫాతిమా, బివైఎస్ మూర్తి, రవీందర్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, విష్ణు, రవి కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# మా కాలనీలో సెల్ టవర్ వద్దు

**● అనుమతులు రద్దు చేయాలని 21 వార్డు ప్రజలు డిమాండ్**



టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బేతేలు నగర్ కాలనీలో సెల్ టవర్‌నిర్మాణాన్ని కాలనీ వాసులు అడ్డుకున్నారు. వెంటనే నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని కాలనీ వాసులు ఒక్కటై డిమాండ్ చేశారు. శనివారం కాలనీలోని ఓ స్థలంలో టవర్ నిర్వహకులను కాలనీ వాసులు అడ్డుకున్నారు. ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణం వల్ల రేడియేషన్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. టవర్ నిర్మాణం ఇక్కడ కాకుండా మరో చోట నిర్మించుకోవానలి అన్నారు. కాలనీవాసుల వినతిని పట్టించుకోకుండా సెల్ టవర్ నిర్మాణాన్ని కొనసాగిస్తే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## కూకట్‌పల్లిలో కాంచీపురం నారాయణి సిల్క్స్ వస్త్ర షోరూమ్ ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ సినీనటి లావణ్య త్రిపాఠి కూకట్ పల్లిలో సందడి చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన కాంచీపురం నారాయణి సిల్క్స్ వస్త్ర షోరూమ్ ను ఆమె ముఖ్యఅతిథిగావిచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణి సిల్క్స్ డైరెక్టర్ సి.వి.ఎస్. అభినయ్ మాట్లాడుతూ పట్టుచీరలలో నాణ్యతకు, వైవిధ్యానికి పెద్దపీట వేస్తూ 2013లో కాంచీపురం నారాయణి సిల్క్స్ ప్రస్థానం ప్రారంభమైందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ ఇప్పుడు కూకట్ పల్లి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పక్కనే తమ 11వ షోరూమ్ ను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మగువలు మెచ్చే సరికొత్త డిజైన్ చీరల కలెక్షన్స్ తమ షోరూమ్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఏ డిజైన్ కు ఆ డిజైన్ ప్రత్యేకంగా విభిన్న రంగుల్లో నాణ్యమైన పట్టుచీరలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సంప్రదాయ చీరలకు అధునాతన శైలీని మేళవించి. నాణ్యతను రంగరించిన పట్టుచీరల సముదాయంగా నారాయణి సిల్క్స్ మంచి గుర్తింపు పొందిందన్నారు. కంచిపట్టు, ధర్మవరం, ఆరణి, గద్వాల్, కోటా, పోచంపల్లి,మహేశ్వరి, కోయంబత్తూర్, బెనారస్,చందేరి వంటి అనేక రకాల సంప్రదాయ చీరలు ఇక్కడ లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ సిల్క్స్ డైరెక్టర్లు ప్రసాదరావు, వెంకటేశ్వర్లు, రాజమౌళి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ లో ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్ట 10)ః ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో, 108 కాల్ సెంటర్లలో పనిచేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు. ఆసక్తిగలవారు అమీర్పేట్ ఎస్ఆర్ నగర్ లోని వెంగళరావు నగర్ లో ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ క్యాంపస్ కార్యాలయంలో ఈనెల 31 వరకు పనిదినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు జరిగే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో, పాటు ఒక సెట్ జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

## నేడు విద్యుత్ అంతరాయం

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 10) : నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏఈ సురేందర్ శనివారం సాయంత్రం పేర్కొన్నారు. దేవరయంజాల్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దేవరయంజాల్ సబ్ స్టేషన్ నుంచి అరికల గూడెం వరకు ఉన్న గోదాంలన్నిటికీ విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అరకలగూడెం నుంచి డీఎంసీ వై జంక్షన్ వరకు ఉన్న గోదాములతో పాటు వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని శామీర్ పేట విద్యుత్ ఏఈ కోరారు.

# నస్కల్‌లో పట్టుబడ్డ దొంగ బాబాలు

● ఓ వ్యాపారి వద్ద బంగారు ఉంగరం తీసుకొని రాయి ఇచ్చిన దొంగ బాబాలు ● దొంగ బాబాలను చితకబాదిన గ్రామస్తులు



దొంగ బాబాలు వీరే

పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10)ః పరిగి మండల పరిధిలోని నస్కల్‌గ్రామంలో కొందరు వ్యక్తులు ఒక వాహనంలో వచ్చి హల్చల్ సృష్టించారు. గ్రామంలోని ప్రధాన రోడ్డుపై ఉన్న హోటల్‌కి వచ్చి హోటల్ యజమానికి మాయమాటలు చెప్పారు. వారి మాటలు నమ్మిన ఆ వ్యక్తి వారికి భోజనాలు పెట్టారు. దీంతో రెచ్చిపోయిన దొంగ బాబాలు మేము చెప్పినట్టు చేస్తే నీ వ్యాపారం ఇంకా బలపడుతుందని దాని కొరకు కొంత డబ్బు ఖర్చవుతుందని అనడంతో వారి మాటలు నమ్మి వెంటనే హోటల్ యజమాని రూ. 1500 ఆ దొంగ బాబాలకు ఇచ్చారు. వారు ఆ వ్యాపారి చేతికి ఉన్న బంగారు ఉంగరం ఇస్తే మంత్రించి ఇస్తాను అనడంతో వెంటనే ఉంగరం తీసి బాబాల చేతిలో పెట్టాడు. వారు ఆ ఉంగరాన్ని జేబులో వేసుకొని ఏదో మంత్రించి ఒక బట్టలో రాయి కట్టి ఆ హోటల్ యజమాని చేతుల్లో పెట్టారు. ఈ బట్ట ముడిని ఈ రోజు కాకుండా రేపు పొద్దున్న విప్పాలని చెప్పి వెళ్ళిపోతున్న సమయంలో అనుమానం వచ్చిన అతను వెంటనే బట్ట విప్పి చూస్తే దానిలో రాయి ఉండడంతో ఆ వ్యాపారి ఆశ్చర్యానికి గురైనాడు. అప్రమత్తమైన ఆ వ్యాపారి వెంటనే ఆ దొంగ బాబాలను పట్టుకున్నాడు. అతను గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో అందరు ఒక్కడికి చేరుకొని ఆ దొంగ బాబాలను చితకబాదాడు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ అక్కడికి చేరుకొని వారిని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలిచారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు వెల్లడించారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10)ః ఐనాపూర్ గ్రామములో మేకల భీమయ్య కుమారుడు మేకల నరేష్ అనారోగ్యంతో మరణించడంతో సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మాజి సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అంత్యక్రియల గురించి రూ. 5000 అర్థిక సహాయం అందిచారు. భాస్కర్ గౌడ్, ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, మేకల శ్రీను ఈడిగి సాయన్న, బుసాని బాలు, పొట్ట అంజిలయ్య, బేగరి వెంకటయ్య, పరంగళ్ల నర్సిములు, నల్ల వెంకటయ్య, మేకల లక్ష్మయ్య, దానిగళ్ల బాబు, సరగళ్ల అనంతయ్య , బైండ్ల నర్సిములు, బుసాని పెద్ద వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లిశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పోటెత్తిన భక్తులు





యాలాల మేజర్ న్యూస్ (అగస్టు 10)ః మండలం పరిధిలోని జుంటుపల్లి దగ్గరలో దట్టమైన అడవి ప్రాంతంలో ప్రసిద్దిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి, (బ్రహ్మసూత్రం కలిగిన) శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మొదటి శ్రావణ శనివారం పోటెత్తిన భక్తులు వివిధ గ్రామలకు చెందిన భక్తులు వంటవారపు చేసుకుని ఉపవాసలు విడిచారు. జుంటుపల్లి గ్రామనికి చెందిన(హైదరాబాద్ )ఇందనూర్ రవీందర్ గౌడ్ దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి, వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ చైర్మన్ హన్మంత్ రావు అన్నదానం నిర్వహించిన రవీందర్ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు డాక్టర్ రవీందర్ రావు, పార్థసారథి రావు న్యాయవాది, బాలకృష్ణగౌడ్ ముకుందంగౌడ్, వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,ఉదేరి మల్లప్ప, హరీష్ గౌడ్, నవీన్ గౌడ్, లక్ష్మి నారాయణ తదితరులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# తాండూరులో నిరసనతో కదం తొక్కిన హిందువులు

● బంగ్లాదేశ్ లో సాగుతున్న దమనకాండ తో బగ్గుమన్న జనం ● తాండూరు బంద్ సక్సెస్



తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 10) బంగ్లాదేశ్ లో హిందువులపై సాగుతున్న అత్యంత ఘోరమైన దమన కాండ కు నిరసన గా తాండూరు లో హిందువులు బంద్ కు పిలుపు ఇచ్చారు. హిందువులు నిరసన గా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. హిందువులు నిరసన ర్యాలీ తో కదం తొక్కడం తో ర్యాలీ సక్సెస్ గా సాగింది హిందువుల ఐక్యవేదిక పిలుపు మేరకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ తమ షాప్ లు మునివేసుకున్నరు తాండూరు టౌన్ లో నీ ప్రధాన వీదుల గుండా ర్యాలీ నిర్వహించి ఇందిరా చౌక్ లో మానవ హారం నిర్వహించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంగ్లా దేశంలో హిందువులపై నరమేధం చేస్తూ, ఘోరంగా హింసిస్తున్నారు అని వారు పేర్కొన్నారు మహిళపై సామూహిక ఘోరాలకు పాల్పడుతున్నారు అని వారు మండి పడ్డారు ఈ ఘోరమైన పరిస్థితి దాపురించకుండా హిందువులు మేల్కొని ఐక్యమత్యంగా ముందుకు సాగాలి అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ నేతలు ఉప్పరి రమేష్ కుమార్,మల్లేశం , సుదర్శన్ గౌడ్, కిరణ్, ఇతరులు రాఘవేందర్, రామకృష్ణ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు అనంతరం తాండూరు డీఎస్పీ కార్యాలయం కు చేరుకొని డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి కి పిర్యాదు చేశారు.



# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● ఇష్టానుసారంగా వాహనదారులు పార్కింగ్ చెయ్యకూడదు

● కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి




కుల్కచర్ల ఎస్సైఅన్వేష్ కుమార్ రెడ్డి

కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఆగస్టు 10)ః వాహన దారులురోడ్ల పైన ఇష్టానుసారంగా పార్కింగ్ చేయకూడదని ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు పైన నిత్యం వందలాది వాహనాలు ప్రయాణాలు సాగిస్తుంటారాని ప్రధానరోడ్డుపై పరిగి, మహబూబ్ నగర్, కోస్గి, మరికల్ వెళ్లే దారుల్లో రోడ్డు పైన వాహనదారులు ప్రయాణిస్తుంటారు. ఇతర వాహనాలకుఇబ్బంది కలిగించే విధంగా ఎక్కడ పడితే అక్కడఅడ్డదిడ్డంగా వాహనాలనుపార్కింగ్ చేసిప్రయాణికులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే వాహనాల యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. మండలకేంద్రంలోని వ్యాపారస్తులదుకాణాలముందువాహనాలను నిలుపాలనిరోడ్డుపైన వాహనాలను నిలపరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# భక్తులకు అన్నదానం



చీర్యాల్ ఆలయం వద్ద భక్తులకు అన్న వితరణ కార్యక్రమం

కీసర,మేజర్‌న్యూస్ఃభక్తులకు కొంగు బంగారం శాంతస్వరుపుడు సంకల్ప సిద్ధిగా పేరొందిన శ్రీ చీర్యాల్ లక్ష్మీనృసింహస్వామి సన్నిదిలో ప్రతి శనివారం అన్నదానం జరుగుతుంది. ఆలయ చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యంలో కోనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొంటున్నారు. ఈ శనివారం చీర్యాల్ ఆలయంలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో భక్తులకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయన, దర్మకర్త శ్రీహరిలు అన్నవితరణ నిర్వహించారు.

# ఉద్దమర్రి శ్రీ విష్ణు, శివాలయంలో ఘనంగా అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు, 10) : ఉద్దమర్రి శ్రీ విష్ణు, శివాలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి పరిధిలోని పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్ధమర్రి గ్రామానికి చెందిన బర్ల రమేష్, నాగమణి దంపతులు (వాసవి క్లినిక్), వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## మంత్రి కృష్ణారావుకు ఘన సన్మానం



**వెల్దండ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన పురస్కరించుకుని వెల్దండ మాజీ సర్పంచ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు యెన్నం భూపతిరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి శనివారం ఆయనను కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యకర్తలు నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొని మంత్రి కృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిగా గుర్తు నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు విడుదల చేసి కృషి చేయాలన్న ఈ సందర్భంగా వారు కోరారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని హనుమాన్లగడ్డ కాలనీకి చెందిన సినిమా డైరెక్టర్ జానకిరామ్ (44) ఆర్థిక ఇబ్బందులతో సోమవారం హైదరాబాదులో ఆత్మహత్య చేసుకొని మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకొని వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల నగదు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాలు ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను శనివారం నాడు ఆ కుటుంబానికి అందజేశారు జానకిరామ్ తమ్ముడు బాలకృష్ణ బాధతో ఇంటి నుండి వెళ్లిపోయిన నేటి వరకు ఆచూకీ తెలియలేదని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న వెంకటయ్య కొంకలి మల్లేష్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ బాలయ్య పొంగల్ రవి వంకలు వెంకటేష్ బైండ్ల భాస్కర్ చిన్న శ్రీశైలం తదితరులున్నారు

## నేడే వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం



**మదనాపురం, మేజర్ న్యూస్ :** నేడు జరిగే మదనాపురం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని ఆత్మకూరు సిఐ శివకుమార్, మదనాపురం ఎస్ఐ శేఖర్ రెడ్డి లు తెలిపారు. ఏర్పాట్లు పరిశీలించిన వారిలో ఎమ్మార్వో అబ్రహం లింకన్, ఎంపీడీవో రెవెన్యూ డిపార్ట్మెంట్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్ , మార్కెట్ సెక్రటరీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 19న పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 19న పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్, నీట్ లలో అత్యంత ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులకు 2023 - 24 విద్యా సంవత్సరానికి ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలంగాణ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టిపోపా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, బోగం నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో 10 జి.పి.ఎ, ఇంటర్మీడియట్లో 900లకు పైగా మార్కులు సాధించినవారు తమ ర్యాంకుకార్డులను 9032844017 నెంబర్కు ఈ నెల 15వ తేదీ లోపు వాట్సాప్ చేయాలని కోరారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం స్వచ్ఛతనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. లైట్ హెవి వెహికల్స్ మెకానికల్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పఠాన్ అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాగవరంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోటి మనుగడకు మొక్కలు ఆధారమని, మొక్కలు లేకపోతే ఏ జీవి బ్రతకడానికి అవకాశం లేదని ఆయన అన్నారు.అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా మొక్కలు నాటాలన్నారు. చెట్లతోనే స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన ఆరోగ్యం స్వచ్ఛమైన నీరు లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కాలుష్య నివారణకు మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ , మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ సుమిత్ర యాదగిరి, జయసుధ మధు గౌడ్, నక్క రాములు, భువనేశ్వరి శ్యామ్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, చీర్ల సత్యం సాగర్, జయమ్మ శరవంద, భువనేశ్వరి శ్యామ్, భాష నాయక్, జంపన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందిమల్ల చంద్రమౌళి, నైట్ హెవీ వెహికల్స్ మెకానికల్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పఠాన్ అయ్యప్పన్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, మైనార్టీ నాయకులు ఎండి రహీం, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ లతీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి, ఇమ్రాన్, రాజసింహారెడ్డి, చుక్క రాజు యాదవ్ప సలీం, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదిత్య ,ఈరపోగు శ్రీనివాసులు, విశ్వం బాబు, మహేష్ చిరంజీవి, పి వెంకటేష్, తాడిపర్తి ఉదయ్, గొర్ల భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## 48 గంటలలో దొంగతనం కేసును చేదించిన ధన్వాడ పోలీసులు





**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో గురువారం రోజు సంజగారి రాజన్న అనే వ్యక్తి ఇంట్లో రెండు లక్షల 40 వేల రూపాయలు దొంగతనం జరిగినది అట్టి కేసుల్లో నిందితుడు ఈరోజు ధన్వాడ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధన్వాడ పోలీస్లు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా నిందితుడు తానే దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకున్నాడు అట్టి దొంగతనం చేయడానికి గల కారణాలు నిందితుడిని అడిగి తెలుసుగా అతనికి ఆన్లైన్ లో రమ్మీ గేమ్ ఆడటం అలవాటు మద్యం సేవించే అలవాటు ఉందని జలసాలకు అలవాటు పడి ఆన్లైన్లో రమ్మీ ఆడటానికి డబ్బులు కావాలని ఆలోచించి సంజగారి రాజప్ప ఇంట్లో ఒకడిగా ఉంటూ వారి ఇంట్లో డబ్బులు పెట్టిన విషయం తెలిసి వారు ఇంట్లో లేని సమయంలో ఇంటి తాళం పగలగొట్టి 2,40,000 డబ్బులు దొంగిలించి తన ఇంట్లో పెట్టుకుని అట్టి డబ్బును తన అకౌంటు లో డిపాజిట్ చేయడానికి మరికల్ గ్రామానికి వెళ్తుండగా ధన్వాడ పోలీసులు పట్టుకున్నారని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నిందితుని వద్ద డబ్బును స్వాధీనం చేసుకున్నారు ఈ కేసులో డి.ఎస్.పి ఎం లింగయ్య పర్యవేక్షణలో నిందితుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన పోలీసులను మరికల్ సీఐ రాజేందర్రెడ్డి ధన్వాడ ఎస్సై రమేష్ క్రైమ్ పోలీస్ కానిస్టేబుల్స్ రవీందర్ తిరుపతిరెడ్డి సుదర్శనను జిల్లా ఎస్పీ అభినందించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:**ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించే ఆర్థిక సహాయం కొంతమేరా ఆర్థికంగా ఇబ్బంది కలుగకుండా దోహదపడుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది సిఎం రిలీఫ్ ఫండ్ పతకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు మంజురైనా చెక్కులను శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గోదలబీరయ్య. మాజీ సర్పంచ్ గంగిరెడ్డి. రైతుబందు మాజీ మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య. సినీయర్ నాయకుడు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి పంపిణి చేశారు. చెక్కులను సకాలంలో లబ్ధిదారులు తమ తమ ఖాతాల్లో వేసుకోవాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వి.వెంకటరెడ్డి. గ్రామపార్టీ అధ్యక్షుడు నక్కవిష్ణు. మునిగొండగోపి. పాము రాజశేఖర్. కావాలి మహేష్. సంగెంవెంకటయ్య. పెద్ద రాముడు. జుర్రు కృష్ణయ్య. అనకలి పెద్దనరసింహ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : పానగల్, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్, ఖిల్లాఘణపురం, ఏదుల.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
7702532903,
8008622757